నేడు రైతు ధర్నాను జయప్రదం చేయండి

ఖానాపూర్, ఆగస్టు 21: అర్హులైన రైతులకు ఎలాంటి షరుతులు లేకుండా రుణమాఫీ చేయాలని ఖానాపూర్ మాజీ ఏఎంసీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణరావు, బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో రుణమాఫీ విషయంలో రైతులకు జరుగుతున్న అన్యాయంపై తీవ్రంగా మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం సరికాదని విమర్శించారు. కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు రాజగంగన్న, గౌరికర్ రాజు, రైతు బంధు సమితి జిల్లా మాజీ డైరెక్టర్ కొక్కుల ప్రదీప్ తదిత రులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద, ఆగస్టు 21: రైతులందరికీ రెండు లక్షల రూపాయల వ్య వసాయ రుణాలను మాఫీ చేయాలని గురువారం జిల్లా కేంద్రంలో చేపడుతున్న ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల కన్వినర్ కృష్ణారెడ్డి తెలిపారు.

సారంగాపూర్, ఆగస్టు 21: బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన రైతురుణమాఫీ ధర్నాను విజయవంతం చేయాలని ఆ

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పార్టీ మండల ఇన్‌చార్జి దేవి శంకర్ తెలిపారు.

బేల, ఆగస్టు 21 : అధికారమే లక్ష్యంగా మోసపూరిత హామీ లు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయడం సమంజసం కాదని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కళ్యం ప్రమోద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తాంసి, ఆగస్టు 21 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు గురువారం ఇచ్చోడ మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో ఉదయం 10 గంటలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో రైతు రుణ మాఫీ, రైతు భరోసాపై ధర్నా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తలమడుగు, ఆగస్టు 21 : ఇచ్చోడ మండలకేంద్రంలో గురువారం రైతు రుణమాఫీకి నిరసనగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

నార్నూర్, ఆగస్టు 21 : రుణమాఫీకి ఎలాంటి ఆంక్షలు విధించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ వర్తించేలా మండల కేంద్రంలో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి మండలంలోని రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్, సహకార సంఘం చైర్మన్ ఆడే సురేశ్‌లు పిలుపుని చ్చారు.

గాదిగూడ మండలంలో గురువారం నిర్వహించే ధర్నా కార్యక్రమానికి రుణమాఫీ కానీ రైతులందురూ తరిలివచ్చి విజయవంతం చేయాలని ఆదివాసీ నాయకుడు పెందోర్ సంతోశ్ బుధవారం తెలిపారు.

పెండింగ్ ఏరియర్స్ ఖాతాలో జమచేయాలి

ఎదులాపురం, ఆగస్టు 21 : గత స్పార్క్ కాంట్రాక్ట్‌లో ఐదు నెలల పెండింగ్‌లో ఉన్న పెండింగ్ ఏరియర్స్‌ను ఆరు రోజులలో కార్మికుల ఖాతాలో జమ చేయాలని లేని ఫక్షంలో ఆందోళన చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ అన్నారు. బుధవారం రిమ్స్‌లో కార్మికులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రిమ్స్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాసీం, సంఘం జి ల్లా అధ్యక్షుడు డొంగ్రె చందు, సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ.ముజీబ్, సంఘం జిల్లా నాయకులు కె రాజేందర్ సింగ్, రవి, రామ జె నవీన్‌లు ఉన్నారు.

ఈజీఎస్ సోషల్ ఆడిట్‌లో బయటపడిన అక్రమాలు

నర్సాపూర్(జీ), ఆగస్టు 21 : ఉపాధి హామీ పథకం కింద వివిధ గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో జరిగిన అక్రమాలు ఈజీఎస్ సోషల్ ఆడిట్ ప్రజా వేదికలో వెల్లడవుతున్నాయి. నర్సాపూర్ (జీ) మండలంలో రెండేళ్లుగా చేపట్టిన పనుల నిర్వహణపై 13 గ్రామ పంచాయతీల్లో సోషల్ ఆడిట్‌ను పూర్తి చేయగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం మండల ప్రజా వేదికను నిర్వహించారు. డీఆర్డీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల వారిగా ఉపాధి హామీలో చేసిన పనులను సమీక్షించారు. ఇందులో రూ.91,637 రికవరీకి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో హెచ్ఆర్ సుధాకర్, స్టేల్ ఏపీఎం అంజగౌడ్, ఏపీఎం జగన్, ఎస్ఆర్పీలు సురేందర్, భగవాన్, ఎంపీడీవోలు వనజ, పుష్పలత, టీఏలు పాల్గొన్నారు.